


# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | మంగళవారం 18-02-2025 | సంపుటి - 21 | సంచిక - 300 | రూ : 4 | పేజీలు: 8




## ప్రతి రాష్ట్ర రాజధానిలో
# బాలాజీ ఆలయం నిర్మిస్తాం

- అన్ని విశ్వనగరాల్లోనూ శ్రీవారి మందిరాలు
- సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలు కీలకం
- శ్రీవారి వద్ద తప్పుచేసిన వారికి ఇదే జన్మలో శిక్ష ఖాయం
- అత్యుత్తమ రాజధానిగా అమరావతి నిర్మాణం
- తిరుపతిలో అంతర్జాతీయ ఆలయాల సదస్సు, ప్రదర్శన ప్రారంభంలో సీఎం చంద్రబాబు

తిరుపతి: 'కలియుగ దైవం వేంకటేశ్వర స్వామివారి కీర్తిని విశ్వవ్యాప్తం చేయాలని భావిస్తున్నాం. దేశంలోని ప్రతి రాష్ట్ర రాజధానిలో తితిదే ఆధ్వర్యంలో బాలాజీ ఆలయాలు నిర్మిస్తాం. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లోనూ హిందువులు అధికంగా ఉన్న విశ్వనగరాల్లో శ్రీవారికి మందిరాలు కడతాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. తిరుపతిలో జరుగుతున్న ఇంటర్నేషనల్ టెంపుల్స్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో ప్రారంభ కార్యక్రమంలో సోమవారం చంద్రబాబు ముఖ్యఅతిథిగా ప్రసంగించారు. 'మన సంస్కృతి, వారసత్వ పరిరక్షణలో దేవాలయాలది ప్రధాన పాత్ర. ఆలయాలు ఆధ్యాత్మిక కేంద్రాలు మాత్రమే కాదు, అభివృద్ధికి సూచికలు. ఆర్థిక వ్యవస్థలో ఆలయ పర్యాటకానికి ప్రత్యేక పాత్ర. దేశంలో ఆలయాల ఎకానమీ విలువ రూ.6 లక్షల కోట్లు ఉంటుంది. ఆధ్యాత్మిక సంపద పరిరక్షణలో ఏఐ ఇంటిగ్రేషన్, ఫిన్‌టెక్ సొల్యూషన్స్, విరాళాల వినియోగం, సుస్థిరత, భద్రత, రద్దీ నియంత్రణ, ఆర్థిక పారదర్శకత వంటి అంశాలపై ఈ సదస్సు చర్చిస్తుంది. ఆలయాల నిధుల నిర్వహణ, చట్టపరమైన సవాళ్లకు పరిష్కార మార్గాలను చూపుతుంది. ఆలయాల్లో ఏఐ

తరువాయి 2లో

## సాగు, తాగునీటి
# ఇబ్బందులు రానీయొద్దు

- రానున్న 3 నెలలు కీలకం.. సమర్థంగా పనిచేయాలి
- నీటిపారుదలశాఖ సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి
- టెలిమెట్రీల ఏర్పాటుతో కృష్ణా జలాల అక్రమ తరలింపును అడ్డుకోవాలని ఆదేశం

హైదరాబాద్: రాష్ట్రంలో రాబోయే మూడు నెలలు అత్యంత కీలకమని, రాష్ట్రమంతటా అన్ని ప్రాంతాల్లో సాగు, తాగు నీరు, విద్యుత్తు అవసరాలు గణనీయంగా పెరుగుతాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీటిని సమర్థంగా వినియోగించుకోవాలని, సాగు, తాగు అవసరాలకు ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సోమవారం నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి కమాండ్ కంట్రోల్ కేంద్రంలో ఆ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల కింద సాగవుతున్న పంటలకు ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని

తరువాయి 2లో



# కేసీఆర్ తెలంగాణ జాతికే హీరో

- తండ్రి జన్మదినోత్సవ కార్యక్రమంలో కేటీఆర్
- తెలంగాణ, ఏపీ సీఎంలు సహా పలువురి శుభాకాంక్షలు

హైదరాబాద్: "మా నాన్న కేసీఆర్ నాకు ఒక్కడికే కాదు. మొత్తం తెలంగాణ జాతికే హీరో. సమైక్య దోపిడీ పాలన నుంచి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగించిన కారణజన్ముడు కేసీఆర్. ఆయన కుమారుడిగా పుట్టడం నా పూర్వజన్మ సుకృతం" అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ నేతృత్వంలో

తరువాయి 2లో





## ఎన్నికల సంఘం సారథిగా జ్ఞానేశ్ కుమార్

- ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి
- ప్రధాని మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సిఫార్సు
- రాష్ట్రపతి ఆమోదం

2లో

# దిల్లీని వణికించిన భూకంపం



2లో

## విమానం బోల్తా..
# 18 మందికి గాయాలు



టొరంటో: కెనడాలోని టొరంటో పియర్‌సన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం చోటు చేసుకుంది. విమానం ల్యాండ్ అయిన తర్వాత అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో 18 మందికి గాయాలయ్యాయి. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. ప్రమాదానికి గురైన డెల్టా ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం అమెరికాలోని మిన్నెపొలిస్ నుంచి వచ్చినట్లు తెలిపాయి. ప్రమాదం జరిగిన వెంటనే భద్రత సిబ్బంది అప్రమత్తమయ్యారు. క్షతగాత్రులను దగ్గర్లోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు విమానాశ్రయ వర్గాలు ఎక్స్ వేదికగా వెల్లడించాయి.

## కలుషిత నీరు, ఆహారం వల్లే జీబీ సిండ్రోమ్

- పుణెలో కేసులకు అవే కారణమని తేల్చిన అధికారులు
- అక్కడ ఒకేచోట మూకుమ్మడి కేసులు
- రాష్ట్రంలో మాత్రం వేర్వేరు ప్రాంతాల్లో బాధితులు

అమరావతి: మహారాష్ట్రలోని పుణెలో గులియన్ బారీ సింద్రోమ్ (జీబీఎస్) కేసులు అధిక సంఖ్యలో నమోదవడానికి కలుషిత నీరు, ఆహారం కారణమని తేలింది. బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ప్రభావంతో.. ముఖ్యంగా రోగనిరోధకశక్తి బలహీనంగా ఉన్న వ్యక్తులు ఈ వ్యాధి బారినపడ్డారు. అక్కడ 208 మందిలో అనుమానిత లక్షణాలు కనిపించగా, వైద్య పరీక్షల్లో 181 కేసులు బయటపడ్డాయి. వీరిలో 47 మంది ఆసుపత్రుల్లో చేరగా.. 28 మంది ఐసీయూల్లో, 16 మంది వెంటిలేటర్లపై చికిత్స పొందుతున్నారు. ముగ్గురు ప్రాణాలు

తరువాయి 2లో



## ఖతర్ పాలకుడికి
# అరుదైన గౌరవం

- విమానాశ్రయానికి వెళ్లి స్వాగతం పలికిన ప్రధాని మోదీ

దిల్లీ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆహ్వానం మేరకు ఖతర్ పాలకుడు (అమీర్) షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థాని రెండు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం సోమవారం భారత్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు అరుదైన గౌరవం లభించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వయంగా విమానాశ్రయానికి వెళ్లి షేక్ తమీమ్‌కు స్వాగతం పలికారు. "నా సోదరుడు, ఖతర్ దేశ పాలకుడు అయిన షేక్ తమీమ్ బిన్ హమద్ అల్ థానీకి స్వాగతం పలికేందుకు విమానాశ్రయానికి వెళ్లాను. ఆయన భారత పర్యటన సఫలం కావాలని కోరుకుంటున్నాను" అని మోదీ తన ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. షేక్ తమీమ్ గతంలో 2015 మార్చిలో



భారత్‌లో పర్యటించారని విదేశీ వ్యవహారాల శాఖ తెలిపింది.

# సాగు, తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

(మొదటిపేజీ తరువాయి)

సీఎం సూచించారు. అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులకు అనుగుణంగా పరిష్కార మార్గాలు అనుసరించాలని ఆదేశించారు.

**కలెక్టర్లకు మార్గనిర్దేశం**

ప్రజలకు ఇబ్బంది లేకుండా సాగు, తాగునీరు అందించేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎం సూచించారు. నాగార్జునసాగర్, శ్రీరామసాగర్ ప్రాజెక్టుల కింద సాగయ్యే పంటలు, నీటి విడుదలపై ఆయా జిల్లాల కలెక్టర్లు.. నీటిపారుదలశాఖ ఇంజినీర్లతో వెంటనే సమీక్షలు నిర్వహించాలని నిర్దేశించారు. ప్రాజెక్టుల నుంచి ఆయకట్టుకు సాగునీటి విడుదల తీరును కలెక్టర్లు స్వయంగా పరిశీలించాలని పేర్కొన్నారు. కలెక్టర్లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, తగిన ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు.

**వెంటనే టెలిమెట్రీల ఏర్పాటు..**

శ్రీశైలం, నాగార్జునసాగర్‌ల నుంచి కృష్ణా జలాలను వినియోగించుకునే విషయంలో అప్రమత్తంగా ఉండాలని సీఎం నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించారు. నిర్ణీత కోటా కంటే ఎక్కువ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించకుండా అడ్డుకట్ట వేసేందుకు కృష్ణా పరీవాహకంలో టెలిమెట్రీ వ్యవస్థ ఏర్పాటే పరిష్కారమని సీఎం స్పష్టం చేశారు. ఆ పరికరాల ఏర్పాటుకు అయ్యే ఖర్చులో సగం నిధులను చెల్లించేందుకు ఏపీ ప్రభుత్వం ముందుకు రావటం లేదని అధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. టెలిమెట్రీ విధానం అమలుకు అవసరమైన నిధులన్నీ ముందుగా మన ప్రభుత్వమే చెల్లిస్తుందని, వెంటనే ఆ వ్యవస్థ అమలు కోసం కృష్ణా బోర్డుకు లేఖ రాయాలని సీఎం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాను ఆదేశించారు. నదీ జలాల్లో వాటాల పంపిణీ, వినియోగాన్ని లెక్కించే బాధ్యత కేంద్ర జలసంఘంపైనే ఉందని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. నిర్ణీత వాటా కన్నా ఏపీ ఎక్కువ నీటిని తరలించకుండా కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని, ఏకపక్షంగా నీటి తరలింపుపై వెంటనే కేంద్రానికి ఫిర్యాదు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు.

# ప్రతి రాష్ట్ర రాజధానిలో బాలాజీ ఆలయం నిర్మిస్తాం

(మొదటిపేజీ తరువాయి)

సాంకేతికత ఇంకా పెరగాలి' అని చంద్రబాబు ఆకాంక్షించారు.

* **చిన్న ఆలోచనతో అన్నదానానికి శ్రీకారం**

'చిన్న ఆలోచనలు ఎంతో మేలు చేస్తాయనడానికి తితిదే అన్నదాన ట్రస్టు ఓ ఉదాహరణ. ఎన్టీఆర్ సీఎంగా ఉన్నప్పుడు 198384లో తిరుమలలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. నేడు అన్నదాన ట్రస్టుకు రూ.2 వేల కోట్ల మూలనిధి ఉంది. నేను 2003లో ప్రారంభించిన ప్రాణదానం ట్రస్టు మూలనిధి రూ.440 కోట్లకు చేరింది. వేంకటేశ్వరస్వామి మహిమగల దేవుడు. తిరుమలలో ఎవరైనా తప్పుచేస్తే, వారిని ఈ జన్మలోనే శిక్షిస్తాడని చిన్నప్పటి నుంచి నమ్ముతున్నాను. అందుకే ఎవరినీ ఇక్కడ తప్పు చేయనివ్వం' అని చంద్రబాబు స్పష్టంచేశారు. 'ఆలయాలకు వచ్చే భక్తుల నుంచి ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయాలు తెలుసుకుంటున్నాం. క్యూఆర్ కోడ్స్, డ్రోన్లు, సీసీ కెమెరాలు వినియోగిస్తున్నాం. తిరుమలలో 75 శాతం హరితమయమే' అని గుర్తుచేశారు. 'మేం రాజధాని అమరావతిని అత్యుత్తమంగా నిర్మిస్తున్నాం. అమరావతి అంటే, ఇంద్రుడి రాజధాని. తిరుమల బాలాజీ దర్శనానికి వచ్చే యాత్రికులు అమరావతిలోనూ ఓరోజు గడిపేలా అక్కడ సౌకర్యాలు కల్పిస్తున్నామ'ని తెలిపారు. సరైన సమయంలో.. సరైన నాయకుడు మోదీ: 'ఆర్థిక సంస్కరణల తర్వాత భారత్ బలమైన శక్తిగా ఎదిగింది. సరైన సమయంలో, సరైన నాయకుడైన మోదీ ప్రధానిగా ఉన్నారు. అనేక దేశాల్లో యువజనాభా లేకపోగా, మనకు ఎక్కువ యువజనాభా ఉండటం ఓ అవకాశం. 2029 నాటికి భారత్ ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుంది. 2047కి ఒకట్రెండు స్థానాల్లో నిలుస్తుంది. 2047లో భారతీయులు ప్రపంచంలో అత్యంత ప్రభావవంతమైన వారిగా ఉంటారు. 1990ల మధ్యలో నేను ఐటీని ఆరంభించినప్పుడు, ప్రతి కుటుంబంలో ఐటీ నిపుణుడు ఉండాలని చెప్పాను. ఇప్పుడు ప్రతి ఇంట్లో ఒక ఏఐ నిపుణుడు ఉండాలి. భారతీయులు సాంకేతికతను త్వరగా అందిపుచ్చుకుంటున్నారు. ఇటీవల జరిగిన ఓ గ్లోబల్ సర్వే ప్రకారం ఏఐ వినియోగంలో భారత్ 65 శాతంతో ముందంజలో ఉండగా, ప్రపంచ సగటు 31 శాతం మాత్రమే'నని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఆలయాలకు ప్రోత్సాహం: 'రాష్ట్రంలో 27 వేల ఆలయాలను నిర్వహిస్తున్నాం. ఏటా 21 కోట్ల భక్తులు ఏపీలోని గుడులను దర్శించుకుంటున్నారు. అన్ని రాష్ట్రాల్లోకెల్లా ఇదే అత్యధికం. ఆలయ సంప్రదాయాలను కాపాడేందుకు, వైదిక, ఆగమ అంశాల్లో స్వయం ప్రతిపత్తికి వైదిక కమిటీలు వేశాం. ప్రతి ఆలయ ధర్మకర్తల మండలిలో ఓ బ్రాహ్మణ, ఓ నాయీబ్రాహ్మణ సభ్యుడు ఉండేలా దేవాదాయ చట్టాన్ని సవరించామ'ని సీఎం గుర్తుచేశారు.

# కలుషిత నీరు, ఆహారం వల్లే జీబీ సిండ్రోమ్

(మొదటిపేజీ తరువాయి)

విడిచారు. వారి నుంచి సేకరించిన నమూనాల్లో డయేరియాకు కారణమయ్యే 'కంపైలో బ్యాక్టర్ జెజునీ' బ్యాక్టీరియా, నాన్‌పోలియో ఎంటెరో, నోరో వైరస్‌లను గుర్తించారు. పుణెలో జీబీఎస్ కేసులు అధికంగా నమోదు కావడానికి దారితీసిన కారణాలను అక్కడి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకుంది. అక్కడి బాధితులు కలుషిత నీరు, ఆహారం తీసుకోవడం వల్లే ఈ వ్యాధి బారినపడినట్లు గుర్తించారు.

* **కంపైలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా**

కంపైలో బ్యాక్టర్ జెజునీ బ్యాక్టీరియా ప్రభావానికి గురైనప్పుడు.. డయేరియా, పొత్తికడుపులో నొప్పి, జ్వరం, వాంతులు వంటి లక్షణాలు బయటపడ్డాయి. దానికి బాధితుల రోగనిరోధక వ్యవస్థ ప్రతిస్పందించే క్రమంలో తలెత్తిన సమస్యలే జీబీఎస్ వచ్చేందుకు దోహదం చేశాయి. సాధారణంగా ఏవైనా బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్లు తలెత్తినప్పుడు రోగనిరోధకశక్తి ఉత్తేజితమై వాటిని ఎదుర్కోవడానికి యాంటీబాడీలను ఉత్పత్తి చేస్తుంది. కొన్ని కేసుల్లో బాధితుల కణజాలాన్నే శత్రువుగా భావించి ఎదురుదాడి చేయడం వల్ల ఆటోఇమ్యూన్ జబ్బులు తలెత్తుతాయి. ఈ పరిస్థితులే గులియన్ బారీ సిండ్రోమ్ వచ్చేందుకు దోహదం చేస్తున్నాయి. జన్యుపరమైన కారణాలతో కూడా కొందరు దీని బారినపడే అవకాశం ఉంది. అత్యంత అరుదుగా వ్యాక్సినేషన్లు, శస్త్రచికిత్సలు, గాయాల వల్ల కూడా ఈ తరహా కేసులు నమోదవుతాయి. బాధితుల ఆరోగ్య స్థితికి అనుగుణంగా.. వారి శరీర బరువుకు తగ్గట్లు కిలోకు 2 గ్రాముల చొప్పున ఇమ్యూనో గ్లోబ్యులిన్ ఇంజిక్షన్లు ఇస్తున్నారు.

* **రాష్ట్రంలో ఏటా మాదిరిగానే..**

పుణె తరహా పరిస్థితులు రాష్ట్రంలో లేవు. ఇక్కడ ఏటా మాదిరిగానే వేర్వేరుచోట్ల జీబీఎస్ కేసులు నమోదవుతున్నాయి. ప్రత్యేకంగా ఒక ప్రాంతం నుంచి రాలేదు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 17కేసులున్నాయని అధికారులు ప్రకటించారు. విశాఖ కేజీహెచ్‌లో 5, కాకినాడ జీజీహెచ్‌లో4, గుంటూరు జీజీహెచ్‌లో3, అనంతపురం జీజీహెచ్‌లో ముగ్గురు చికిత్స పొందుతున్నారు. మిగిలిన వారు ఇతర ఆసుపత్రుల్లో ఉన్నారు. శ్రీకాకుళం, గుంటూరు జిల్లాల ఆసుపత్రుల్లో ఒక్కొక్కరు చొప్పున ప్రాణాలు విడిచారు. మరోవైపు సోమవారం పల్నాడు జిల్లా సత్తెనపల్లికి చెందిన వ్యక్తి జీబీఎస్‌తో గుంటూరు బోధనాసుపత్రిలో చేరారు. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన వ్యక్తి ఈ వ్యాధి బారినపడినట్లు నెల్లూరు జిల్లా ప్రభుత్వాసుపత్రి వైద్యులు నిర్ధారించారు. ఈ రెండు కేసులు కలిపితే కేసుల సంఖ్య 19కి చేరింది.

* **జీబీఎస్ లక్షణాలతో మహిళ మృతి**

విశాఖపట్నం(వన్‌టౌన్), న్యూస్‌టుడే: గులియన్ బారీ సిండ్రోమ్ (జీబీఎస్) లక్షణాలతో కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న రేణుక (63) సోమవారం ఉదయం మృతి చెందారు. ఆమె ఈ నెల 6న ఇక్కడి మెడికల్ వార్డులో చేరగా, రోగ నిర్ధారణ పరీక్షలు చేసి చికిత్స అందించారు. కోలుకుంటున్న తరుణంలో ఛాతీలో తీవ్రమైన నొప్పి రావడంతో కార్డియాలజీ వార్డుకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కన్ను మూసినట్లు ఆసుపత్రి పర్యవేక్షక వైద్యాధికారి డాక్టర్ పి.శివానంద తెలిపారు. ఆమె మృతికి జీబీఎస్ కారణం కాదని.. తీవ్రమైన గుండెపోటుతోనే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారని పేర్కొన్నారు. మృతురాలిది విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం మల్లివీడు గ్రామం.

# కేసీఆర్ తెలంగాణ జాతికే హీరో

(మొదటిపేజీ తరువాయి)

సోమవారం తెలంగాణ భవన్‌లో భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించగా కేటీఆర్ భావోద్వేగంతో ప్రసంగించారు. మరోవైపు ఎర్రవల్లి నివాసంలో ఉన్న కేసీఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపేందుకు భారాస నేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చారు. కేసీఆర్‌కు తెలుగు రాష్ట్రాల సీఎంలు సహా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

* **మళ్లీ సీఎంను చేయడమే కేసీఆర్‌కు ఇచ్చే కానుక**

కేసీఆర్ 71వ జన్మదినాన్ని పురస్కరించుకుని తెలంగాణభవన్‌లో 71 కిలోల భారీ కేకును కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర నాయకులు కట్ చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణలో ఏ మూలకు వెళ్లినా.. తిరిగి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలన్న స్వరాలు వినిపిస్తున్నాయి. అదే లక్ష్యంతో.. 60 లక్షల మంది గులాబీ దండు పనిచేయడమే ఆయనకు ఇచ్చే పుట్టినరోజు కానుక' అని పేర్కొన్నారు. హరీశ్‌రావు మాట్లాడుతూ.. 'కేసీఆర్ జన్మదినమంటే.. రాష్ట్ర ప్రజలందరికీ పర్వదినం. కేసీఆర్ అంటే ఒక వ్యక్తి కాదు.. నాలుగు కోట్ల ప్రజల భావోద్వేగం. మొండి ధైర్యంతో పోరాడి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చారు. భవిష్యత్‌లో మరో మూడు పర్యాయాలు గెలవడానికి మొన్నటి ఓటమి నాంది కాబోతోంది' అని పేర్కొన్నారు. ఈ వేడుకల్లో మధుసూదనాచారి, శ్రీనివాస్‌గౌడ్, సత్యవతిరాథోడ్, రవిచంద్ర, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. డప్పు వాయిద్యాలు, గిరిజన మహిళల నృత్యాలతో కార్యకర్తలు సందడి చేశారు. తమ అధినేత తెలంగాణ ఉద్యమం, పదేళ్ల పాలనలో పురోగతిపై ఫొటోలు, వీడియోల ప్రదర్శనను అందరూ ఆసక్తిగా తిలకించారు.

* **ఎర్రవల్లిలో సందడి**

ఎర్రవల్లిలో కేసీఆర్‌ను స్వయంగా కలిసేందుకు నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా తరలిరావడంతో సందడి నెలకొంది. వచ్చిన నాయకులను కేసీఆర్ పేరుపేరునా పలకరిస్తూ.. వారితో ఫొటోలు దిగారు. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దంపతులు, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కేపీ వివేకానంద, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు బాల్క సుమన్, జీవన్‌రెడ్డి, పొన్నాల లక్ష్మయ్య, పార్టీ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు కేసీఆర్‌ను కలిసి.. పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలపగా.. వారిని ఆయన ఆశీర్వదించారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఫొటో ఆల్బమ్‌ను కేసీఆర్‌కు బహూకరించారు. జోగినపల్లి సంతోష్‌కుమార్ పిలుపుమేరకు భారాస నాయకులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో వృక్షార్చన పేరిట భారీగా మొక్కలు నాటారు.

* **రేవంత్‌రెడ్డి, చంద్రబాబుల శుభాకాంక్షలు**

'నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ.. రాష్ట్రాభివృద్ధికి పాటుపడడంలో భగవంతుడు ఆయనకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలి'' అంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. కేసీఆర్‌కు 'ఎక్స్' వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు కూడా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నలిమెల భాస్కర్‌కు జాతీయ పురస్కారం

హైదరాబాద్: కరీంనగర్‌కు చెందిన ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ నలిమెల భాస్కర్‌ను ఈ ఏడాదికిగానూ 'సిటీ కాలేజ్ మగ్దూం మొహినుద్దీన్' జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు అవార్డు కమిటీ అధ్యక్షుడు, సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.బాలభాస్కర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సాహిత్య ప్రక్రియల్లో నలిమెల 25 గ్రంథాలు వెలువరించారని, తెలంగాణ భాషపై విలువైన గ్రంథాలు రచించారన్నారు.



## ఎన్నికల సంఘం సారథిగా జ్ఞానేశ్ కుమార్

దిల్లీ: భారత ఎన్నికల సంఘం నూతన సారథిగా జ్ఞానేశ్ కుమార్, ఎలక్షన్ కమిషనర్‌గా వివేక్ జోషి నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం రాత్రి రెండు గెజిట్ నోటిఫికేషన్లు వేర్వేరుగా విడుదలయ్యాయి. అంతకుముందు ప్రధాని మోదీ నేతృత్వంలోని త్రిసభ్య కమిటీ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ), ఎన్నికల కమిషనర్ (ఈసీ) పదవిని చేపట్టబోయే వ్యక్తుల పేర్లను ఖరారు చేసింది. ఈ కమిటీలో ప్రధాని మోదీతోపాటు కేంద్ర మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సభ్యులుగా ఉన్నారు. సీఈసీ, ఈసీ పదవులకు ఎంపిక చేసిన పేర్లను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు సిఫార్సు చేయగా ఆమె ఆమోదం తెలిపారు. ఆ వెంటనే అధికారిక ప్రకటనలు వెలువడ్డాయి. ఎన్నికల కమిషనర్ల నియామకాలకు సంబంధించి 2023లో తీసుకొచ్చిన చట్టం ప్రకారం చేపట్టిన తొలి ఎంపికలు ఇవి. ప్రస్తుత సీఈసీ రాజీవ్ కుమార్ పదవీకాలం మంగళవారంతో ముగియనుండగా ఎంపిక కమిటీ సోమవారం సాయంత్రం దిల్లీలోని ప్రధాని కార్యాలయంలో సమావేశమైంది. సంప్రదాయం ప్రకారం ఎన్నికల కమిషనర్లలో సీనియర్‌ను సీఈసీగా నియమిస్తుంటారు. దానినే కొనసాగిస్తూ.. రాజీవ్ కుమార్ తర్వాత సీనియర్ అయిన జ్ఞానేశ్ కుమార్‌ను సీఈసీ పదవికి ఎంపిక చేసినట్లు తెలుస్తోంది. జ్ఞానేశ్ సీఈసీగా బాధ్యతలు చేపట్టనున్నందున ఆయన స్థానంలో ఎన్నికల కమిషనర్‌గా వివేక్ జోషిని ఎంపిక చేశారు. సుఖ్‌బీర్ సింగ్ సంధు ఇప్పటికే మరో ఈసీగా ఉన్న విషయం తెలిసిందే.

**ఎవరీ జ్ఞానేశ్...**

కేరళ క్యాడర్‌కు చెందిన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి జ్ఞానేశ్ కుమార్ (61)...గత ఏడాది మార్చిలో ఎన్నికల కమిషనర్ (ఈసీ)గా నియమితులయ్యారు. 2019లో కేంద్ర ప్రభుత్వం అధికరణం 370 రద్దు కోసం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లును రూపొందించడంలో జ్ఞానేశ్ కుమార్ కీలక పాత్ర వహించారు. కేంద్ర హోంశాఖలో అప్పుడు ఆయన సంయుక్త కార్యదర్శి (కశ్మీర్ డివిజన్). ఆ తర్వాత సహకార శాఖ కార్యదర్శిగా 2024 జనవరిలో పదవీ విరమణ చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సన్నిహిత సంబంధాలు ఉన్న నేపథ్యంలో ఎన్నికల కమిషనర్‌గా నియమితులయ్యారు. జ్ఞానేశ్... సీఈసీగా 2029 జనవరి 26వ తేదీ వరకు కొనసాగుతారు. ఆయన పర్యవేక్షణలోనే ఈ ఏడాది చివరిలో బిహార్, వచ్చే ఏడాదిలో తమిళనాడు, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. కొత్త చట్టం ప్రకారం సీఈసీని నియమించడంపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ఈ నెల 19న విచారణ జరగనుంది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు విచారణ ముగిసే వరకు కొత్త సీఈసీపై నిర్ణయాన్ని వాయిదావేయాలని త్రిసభ్య కమిటీ సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ సూచించినట్లు సమాచారం.

# దిల్లీని వణికించిన భూకంపం

దిల్లీ: దేశ రాజధాని దిల్లీ, దాని చుట్టుపక్కల ప్రాంతాలను సోమవారం భూకంపం వణికించింది. తెల్లవారుజామున 5:36 గంటలకు వచ్చిన ఈ భూకంప తీవ్రత రిక్టరు స్కేలుపై 4.0గా నమోదైంది. దాని ధాటికి జనం ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తర్వాత కొన్ని గంటల వ్యవధిలో బిహార్‌లోని కొన్ని ప్రాంతాలనూ భూకంపం కుదిపేసింది. ఎక్కడా ఆస్తి, ప్రాణ నష్టమేదీ చోటుచేసుకోకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. దిల్లీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాలను కొన్ని సెకన్లపాటు వణికించిన భూకంప కేంద్రం స్థానిక ధౌలా కువాలోని ఝీల్ పార్క్ ప్రాంతంలో.. భూ ఉపరితలానికి కేవలం 5 కిలోమీటర్ల లోతున నమోదైనట్లు జాతీయ భూకంప అధ్యయన కేంద్రం (ఎన్‌సీఎస్) వెల్లడించింది. ప్రకంపనల తీవ్రతకు దిల్లీ, నొయిడా, గ్రేటర్ నొయిడా, గాజియాబాద్ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఉలిక్కిపడ్డారు. అప్పటికింకా చాలామంది నిద్ర లేవనేలేదు. భూకంపం కుదిపేయడంతో.. జనం తాము నివసిస్తున్న ఎత్తయిన భవనాల నుంచి బయటకు పరుగులు తీశారు. మరిన్ని ప్రకంపనలు వస్తాయేమోనన్న భయంతో చాలాసేపు ఇళ్ల బయటే బిక్కుబిక్కుమంటూ గడిపారు. భూమి కంపించిన సమయంలో భారీ శబ్దమొకటి వినిపించినట్లు స్థానికులు తెలిపారు. ఝీల్ పార్క్ ప్రాంతంలో దాదాపుగా ప్రతి 23 ఏళ్లకోసారి తక్కువ తీవ్రతతో కూడిన భూకంపాలు వస్తూనే ఉన్నాయని స్థానిక అధికారి ఒకరు వెల్లడించారు. 2015లో ఇక్కడ 3.3 తీవ్రతతో భూమి కంపించింది.

## కోడ్ లేని జిల్లాల్లో రేషన్‌కార్డులివ్వండి

### ముఖ్యమంత్రి ఆదేశం



హైదరాబాద్: రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీకి వెంటనే ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ అమల్లో లేని జిల్లాల్లో మొదట పంపిణీ ప్రారంభించి.. కోడ్ ముగిశాక మిగిలిన జిల్లాల్లోనూ చేపట్టాలన్నారు. సీఎం సోమవారం తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఇప్పటికే పలుమార్లు దరఖాస్తులకు అవకాశమిచ్చినా, మీ సేవా కేంద్రాల వద్ద రేషన్ కార్డుల కోసం ఎందుకు రద్దీ ఉంటోందని సీఎం ప్రశ్నించారు. దరఖాస్తు చేసిన కుటుంబాలే మళ్లీ మళ్లీ చేస్తుండడమే దీనికి కారణమని అధికారులు వివరణ ఇచ్చారు. వెంటనే కార్డులిస్తే ఈ పరిస్థితి తలెత్తేది కాదని, వేగంగా జారీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. కొత్త కార్డులకు జారీకి పలు డిజైన్లను పరిశీలించారు. ఇసుక అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపాలని గనుల శాఖను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఇసుక రీచ్‌లను జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు తరచూ తనిఖీ చేయాలన్నారు. రీచ్‌ల వద్ద అక్రమ రవాణాపై సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.

* **ఇసుక అక్రమ రవాణాపై కేసులు పెడతాం**

ఇసుక రీచ్‌ల నుంచి జిల్లా రహదారులకు వచ్చే మార్గాల్లో చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తామని, ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు దాడులు నిర్వహిస్తామని మైనింగ్ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీధర్ పేర్కొన్నారు. ఇసుక అక్రమాల నివారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలిచ్చిన నేపథ్యంలో మైనింగ్ శాఖ డైరెక్టర్ శశాంక, టీజీఎండీసీ ఎండీ సుశీల్‌కుమార్‌లతో కలిసి శ్రీధర్ సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... 'ఇసుక గుత్తేదారులతో సమావేశం ఏర్పాటు చేసి.. ఓవర్‌లోడ్ చేయకుండా చర్యలు తీసుకుంటాం. తప్పులు జరిగితే ఆ గుత్తేదారు సంస్థను బ్లాక్‌లిస్టులో పెడతాం. నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం. ఇసుకను 24 గంటలూ బుకింగ్ చేసుకోవచ్చు. ఇసుక సరఫరా చేసే వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ వ్యవస్థను అమర్చుతాం. 45 రోజుల్లో అక్రమాలన్నిటినీ అదుపు చేస్తాం. ఇసుక సరఫరా అక్రమాలపై 98480 94373, 70939 14343 నంబర్లకు ఫిర్యాదు చేయవచ్చు. వీడియో తీసి ఆధారాలను పంపించవచ్చు' అని పేర్కొన్నారు.

# రిజిస్ట్రేషన్ సర్వర్ ను అప్డేట్ చేయాలి

*** అడ్వకేట్ చట్టి వెంకట జయశ్రీ**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి ) : కొన్ని రోజులుగా రిజిస్ట్రేషన్ సర్వరు సరిగా పని చేయడం లేదని , నిషేదిత జాబితాలో పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని అడ్వకేట్ చట్టి వెంకట జయశ్రీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ సర్వరు సరిగా పని చేయకపోవడంతో ఎవరైనా ఆస్తులు కొనుగోలు చేయాలన్నా, విక్రయించాలన్నా వారు లాయర్ల వద్దకు వెళ్ళి ఆస్తి పత్రాలు సమర్పించి పరిశీలించిన అనంతరం ఆ ఆస్తి మీద ఎటువంటి లావాదేవిలు కానీ, కోర్టు కేసులు కానీ లేవని తెలుసుకుని కొనుగోలు చేస్తుంటారన్నారు. ప్రస్తుతం నగరంలో కొన్ని పెద్ద పెద్ద వెంచర్లు వెలుస్తుండడంతో ఒక్క సర్వే నంబర్ పై మొత్తం నిషేదిత జాబితా లో ప్రొహిబిటేడ్ ప్రాపర్టీ కనబడడం జరుగుతుందన్నారు. హైడ్రా ఎఫెక్ట్ తో లాయర్లు కూడా ఏమి చెప్పలేక పోతున్నామని ,పైగా ఈసీ తీయ్యాలనుకుంటే వేల్లలో జరుగుతున్న పెద్ద పెద్ద వెంచర్ల లావాదేవిలు పక్క సర్వే నంబర్ లావాదేవిలు కనబడుతుండడంతో ఈసీ లు కూడ వందల పేజీలతో వస్తుందని తెలిపారు. దీంతో వెరిఫీకేషన్ చేయడంలో కష్టమవుతుందన్నారు. ఎలాగూ లావాదేవిలన్నీ అప్డేట్ చేస్తున్నారు. పని లో పనిగా నిషేదిత జాబితాలో సర్వే నంబర్, ప్లాటు నంబరు, ఎవరు యజమాన్ని ఎవరు ఎవరిపై కేసు వేయడం జరిగిందని, ఏ కోర్టులో ఏ కారణం చేత , ఏ ఆస్తి మీద కోర్టు ఏమి చెప్పుతుంది అనే పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు అప్డేట్ ఉండాలన్నారు. ఈసీ తీస్తే దానిలో ఇప్పటి డాక్యుమెంట్ నంబరు, రిజిస్ట్రేషన్ జరిగిన సంవత్సరం , సబ్ రిజిష్ట్రార్ కోడ్, దాని లింకులు చూపిస్తున్నారు. వీటితో పాటు వెంచరు పేరు, బ్లాకు పేరు, ప్లాటు నంబర్, విస్తీర్ణం, బిల్డర్ పేరుతో పాటు లింకులు వచ్చేలా నవీకరిస్తే ఆస్తులు కొనుగోలు చేసే వారికి సులభమవుతుందని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. వాటన్నింటిని సర్చ్ ఆప్షన్ లో చేరిస్తే ఆస్తి వ్యవహారాలలో స్పష్టత కూడా వస్తుందన్నారు. ఫైల్ పెద్దది అని సర్టిఫైడ్ కాపీలు, ఈసీలు రావడం లేదని దీని కూడా సవరించి తగిన ఫీజు తీసుకుని వచ్చేలా చేస్తే ఫలితాలు బాగుంటాయన్నారు. బ్యాంకులు కూడ లోన్లు ఇచ్చే సమయంలో నిషేదిత జాబితా , ఈసీ , సీసీలు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగు విధంగా స్పందించాలని లాయర్లు, బ్యాంకర్లు కోరుతున్నారు. మీ సేవలో ఈసీ కోసం దరఖాస్తు చేసుకుంటే అసలైన లావాదేవిలు చూపించకుండ ఈసీలు వస్తున్నాయన్నారు. దీని వలన ఆస్తి మీద జరుగుతున్న లావాదేవిలు తెలియక కొందరు కొనుగోలు చేసి నష్ట పోతున్నారన్నారు. ఈసీ కోసం ఆన్ లైన్ లో దరఖాస్తు చేసినప్పుడు కొంత ఫీజుతో సరైన ఈసీ ఇస్తే ప్రభుత్వానికి, ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే తన లక్ష్యం

*** జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్**



జగద్గిరిగుట్ట, ప్రజాస్ఫూర్తి : ప్రజలకు మెరుగైన మౌలికవసతులు కల్పించడమే తన లక్ష్యమని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ లో రూ. 60 లక్షల తో ప్రధాన రహదారి పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులలో సదరు కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరిగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ లోని ప్రతి కాలనీ, బస్తీలలో కొట్లాది రూపాయాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ యూత్ నాయకులు కొలుకుల జైహింద్,నాయకులు వెంకట్ రెడ్డి, బుచ్చిరెడ్డి, దత్తాత్రేయ, అంజయ్య నగర్ సొసైటీ అధ్యక్షులు శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి గణేష్, నాయకులు విఠల్ ముదిరాజ్, మహేందర్ రెడ్డి, నాగరాజు, నాని, జై క్రిష్ణ, యాదగిరి, మనోజ్, రాజు, సాయిలు, ఆజం, ఖలీల్, ముంతాజ్ అలి, సంతోష్, ప్రభాకర్, విఘ్నేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచాం

*** బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి ) : అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచామని బీఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. తెలంగాణ అపర భగీరథుడు, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా సోమవారం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూం సముదాయాల వద్ద గృహప్రవేశాలు చేసిన పలువురు లబ్ధిదారులు ఏర్పాటు చేసిన మాజీ సీఎం కేసీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పాలాభిషేకం నిర్వహించి కేక్ కట్ చేసి పిల్లలకు పంచి పెట్టారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో ఎంపీ జోగినిపల్లి సంతోష్ పిలుపు మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ మా సొంతింటి కలను నెరవేర్చిన మహా నేత కేసీఆర్ పుట్టిన రోజే మా గృహప్రవేశానికి అత్యంత శుభసమయమని భావించి గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా గత పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి పరిచి అభివృద్ధిలో “నా భూతో, నా భవిష్యత్” అనే విధంగా పాలన చేసిన మహానేత కేసీఆర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణా యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, మురళీ యాదవ్, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జాతర మహోత్సవం



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో సోమవారం జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి దయతో ప్రజలంతా సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల విజయ శ్రీనివాస్ యాదవ్, అమురం గోపాల్ రెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్ యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలతో.. తగ్గనున్న ఆర్థిక భారం

*** సమతుల్య ఆహారం కిట్ల అందజేత**

*** ఆర్డీవో శేఖర్ రెడ్డి**





చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ప్రభుత్వ ఆసుపత్రులలో డెలివరీలు పెరిగితే.. సామాన్య ప్రజలపై ఆర్థిక భారం తగ్గుతుందని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చౌటుప్పల్ మండలంలోని అమ్మకు భరోసా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అందులో భాగంగా మండల వైద్యాధికారి డాక్టర్ చింతకింది కాటంరాజు ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలంలోని అన్ని శాఖల ఉన్నతాధికారులు ఎక్కువ ప్రమాదం ఉన్న గర్భిణీ స్త్రీల ఇంటికి వెళ్లి, వారి క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. సమతుల్య ఆహార కిట్లను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాసుపత్రిలో డెలివరీలతో పేదలకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. అనవసరమైన ఆపరేషన్లను కూడా తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమాల్లో డిప్యూటీ డిఎంహెచ్వో యశోధ, తహసిల్దార్ హరికృష్ణ, ఎంపీడీవో సందీప్, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి, ఐసిడిఎస్ సూపర్వైజర్ శోభారాణి, సూర్యకళ, సువర్ణ, వైద్యులు సంపత్, నరేష్, సుమ, శివ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భౌరంపేట్ లో ఘనంగా మల్లికార్జున స్వామి జాతర



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : స్వామి వారి కృపతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో జీవించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి భౌరంపేట్ లోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో నిర్వహించిన జాతర కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, శేఖర్ ముదిరాజ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధపు పునాదుల మీద ఏర్పడ్డ బిఆర్ఎస్ అవే అబద్దాలతో పబ్బం

*** కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అబద్ధపు పునాదుల మీద ఏర్పడ్డ బిఆర్ఎస్ పార్టీ ఇప్పుడు అవే అబద్దాలతో పబ్బం గడుపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని కాంగ్రెస్ రాజన్న సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం నామాపూర్‌లోని ఆయన గృహంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు బీటలు వారి, పగుళ్ళు వచ్చి నిరూపయోగంగా ఉండగా, చుక్క నీరులేని కాళేశ్వరం ప్రాజెక్టుతో మిడ్ మానేరులోకి ఎలా నీరు వస్తుందని ప్రశ్నించారు. లక్ష కోట్లతో నిర్మించి కోట్లాది రూపాయలు కొల్లగొట్టిన కెటిఆర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులను తప్పుదోవ పట్టిస్తూ గోదావరి జలాలు కాళేశ్వరం ద్వారా అందుతున్నాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని, కాళేశ్వరం ప్రాజెక్టుపై కెటిఆర్, బిఆర్ఎస్ నాయకుల అబద్ధపు ప్రచారం నమ్మవద్దని అన్నారు. తొమ్మిదవ ప్యాకేజీని పండబెట్టిన కెటిఆర్ ఇప్పుడు మల్లన్న సాగర్‌తో ఎగువ మానేరులోకి ముస్తాబాద్‌కు గోదావరి జలాలు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నారని అన్నారు. తొమ్మిది, పదోవ ప్యాకేజీలను పూర్తి చేయని అసమర్ధ కెటిఆర్ తన తప్పును కప్పిపుచ్చుకునేందుకే కాళేశ్వరం ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయని గ్లోబల్ ప్రచారానికి తెరలేపారని అన్నారు. ఇక్కడి ప్రాంత రైతులకు సాగుకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని ఉద్దేశంతో ఎస్ఆర్ఎస్పి వరద కాలువ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి, మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్‌కు నీటిని అందించి అక్కడి నుంచి సిరిసిల్ల నియోజకవర్గానికి సాగునీరు అందించడం జరుగుతుందని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ చేసిన తప్పులకే ప్రజలు శిక్షించి అధికారాన్ని కోల్పోయేలా చేసి కాంగ్రెస్‌కు పట్టం కట్టిన విషయాన్ని ఆ పార్టీ నాయకులు మరిచిపోయారని ఆరోపించారు. మంత్రిగా పనిచేసి సీనియర్ నాయకునిగా చెప్పుకునే సిద్దిపేట శాసనసభ్యులు హరీష్‌రావు నకిర్తి కనకవ్వ అనే రైతుకు రైతు భరోసా తక్కువగా పడ్డదని అబద్ధపు ప్రకటనలు చేసి అబాసు పాలయ్యాడని అన్నారు. కనుకవ్వకు 11 గుంటల స్థలం ఉండగా, ఆ మేరకే 1650 రూపాయలు బ్యాంక్‌లో జమ చేశామని, ఆమెకు 31 స్థలం ఉన్నట్లు హరీష్‌రావు పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికలు, టివిలలో కనబడడం కోసం అసత్య ప్రచారాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌తో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగిస్తే 10 ఏళ్లలో 7 లక్షల కోట్ల అప్పులను చేశారని పేర్కొన్నారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్‌లో చేసిన ప్రకటనను కెటిఆర్ అబద్ధమని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. ఇప్పటికైనా బిఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ జడ్పిటిసి గుండం నర్సయ్య, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, మాజీ ఎఎంసి చైర్మన్ అంజన్ రావు, అనిల్, తదితరులున్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు




శేర్లింగంపల్లి: ప్రజాస్ఫూర్తి: తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టీ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆయురారోగ్యాలతో రాష్ట్ర ప్రజల కలాలు నెరవేర్చాలని మియాపూర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు కిరణ్ యాదవ్ అన్నారు. బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ జన్మదినాన్ని నాయకులు కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. మియాపూర్ డివిజన్ లోని ముఖ్య నాయకులు వివేకానంద ఆశ్రమం నందు ఈరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కిరణ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృధి చెందాలంటే మరోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకురాలు రోజా, గోప్రారాజు శ్రీనివాస రావు రాజేష్ ,శ్రీశైలం, రమేష్ కురుమ, గోల్కొండ రవి, బిఆర్ఎస్ శేర్లిలింగంపల్లి నాయకులు రాజు, వడ్డే రాజ్, రాజు యాములవలస ముజీబ్ ,రోహిత్, జస్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయంగా అందజేసిన తాజ మాజీ ఉపసర్పంచ్ బొమ్మకంటి జంపయ్య



యాదాద్రి భువనగిరి , (ప్రజాస్ఫూర్తి) : సోమవారం ఇటీవల వివాహం చేసుకున్న పేద నూతన దంపతులను రాజపేట మండలం సోమారం గ్రామానికి చెందిన తాజ మాజీ ఉపసర్పంచ్ బొమ్మకంటి జంపయ్య ఆశీర్వదించి.ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు నగదును అందజేశారు. అదే గ్రామానికి చెందిన జంగ యాదగిరి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాం

* **బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో నివసించే నిరుపేదలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించామని బిఆర్ఎస్ పార్టీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని సికింద్రాబాద్ వరకు ప్రయాణికుల సౌకర్యార్థం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు (230డి) ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాల నుంచి నగరంలోని వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. డిపోచంపల్లి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు గతంలోనే బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, తాజాగా నేడు దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయం వద్ద నుంచి సికింద్రాబాద్ కు బస్సు సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, జక్కుల శ్రీనివాస్ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మురళి యాదవ్, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవి యాదవ్, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# టీయూడబ్ల్యూజే ఐజేయూ నూతన సంవత్సర డైరీ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కి అందజేత



ఉప్పల్, (ప్రజాస్ఫూర్తి) : టీయూడబ్ల్యూజే ఐజేయూ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర, మేడ్చల్మల్కాజిగిరి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర (2025) డైరీని సోమవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని యూనియన్ రాష్ట్ర కోశాధికారి మోతే వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర నాయకుడు టీ.మల్కయ్యలు కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర డైరీని రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కేసి మోహన్, పల్ల మహేందర్ రెడ్డి, జి.చంద్రమౌళి, పి.శ్రీనివాస్ గౌడ్, కాప్రా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వేముల శంకర్. వర్కింగ్ ప్రెసిడెంట్ బి.విజయ్ కుమార్, ఉపాధ్యకుడు ఎండీ అక్బర్ , సీనియర్ జర్నలిస్టులు కే.సహదేవ చారి, జి.చంద్రమౌళి, శనిగరం అశోక్, సీర శ్రీనివాస్, శ్రీదర్ రావు డి.శ్రీనివాస్, శివాజీ,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

* **ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



శేరిలింగంపల్లి, (ప్రజాస్ఫూర్తి) : సీసీ రోడ్డు నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని మహాత్మాగాంధీ నగర్ లోరూ.17 లక్షలతో మూడు గల్లీలలో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ పాల్గొని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీసీ రోడ్డు నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. రోడ్డును మంచిగా లెవెలింగ్ చేసి వర్షపు నీరు నిలిచిపోవడం వంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలతో నిర్మాణ పనులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, నాగభూషణం, మురళి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం






* **నారాయణ పాఠశాలలో ఆకట్టుకున్న మాస్టర్ చెఫ్**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: ఆహా ఏమి రుచి తినరా మైమరచి అంటున్న చిన్నారులు..స్థానిక నెహ్రూనగర్ నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ వంటల పోటీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కారక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ యూరాలజీ వైద్య నిపుణులు డాక్టర్ రాజశేఖర్ మాస్టర్ చెఫ్ స్టాళ్ళను ప్రారంభించారు.ఈ మాస్టర్ చెఫ్ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు స్వయంగా చేసిన వంటలతో స్టాల్స్ ఏర్పాటు, విచ్చేసిన అతిథులకు రుచి చూపిస్తూ, చిన్నారులకు రుచికరమైన వంటకాలు సిద్ధం చేస్తేనే వారు ఇష్టంగా తింటారని, ఎదిగే పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆరోగ్యానికి దోహదపడే పదార్థాలతో నోరురూరించే విధంగా తయారు చేసిన వాటిని ప్రదర్శిస్తూ వాటిలో ఉండే పోషక విలువలను స్వయంగా వివరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇప్పుడు చాలా మంది పిల్లలు పోషకాహార లోపాలతో లేదా ఒబేసిటీతో ఇబ్బంది పడుతున్నారని, దానిని అధిగమించడానికి పాల్వంచ నారాయణ పాఠశాలలో మాస్టర్ చెఫ్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, విద్యార్థులు ద్వారా రోజు తినే ఆహారంలో పోషక విలువల ప్రాధాన్యతను తెలియజేసి, విద్యార్థులకు అలవాటు చేయడానికి ఇది ఒక మంచి ప్రయత్నమని, పాల్వంచ నారాయణ పాఠశాల పిల్లలు చక్కని ఆరోగ్యంతో, ఉత్సాహంతో కనపడుతున్నారని, మంచి పోషకాహారం అందిస్తున్న తల్లితండ్రులను, అమ్మమ్మ, నానమ్మలను అభినందిస్తూ విద్యార్థులకు ఆరోగ్యకరమైన పోషకాహార అలవాట్లను అలవాటు చేసి విధంగా చక్కని ప్రణాళిక చేసి అమలు పరుస్తున్న నారాయణ యాజమాన్యాన్ని, పాఠశాల ఉపాధ్యాయులను అభినందించారు. విశిష్ట అతిథి ఖమ్మం జోన్ ఈ చాంప్స్ కోఆర్డినేటర్ వినోద లక్ష్మి మాట్లాడుతూ ఈ రోజు నారాయణ పాఠశాలలో సంపూర్ణ పోషకాలతో అద్భుతంగా, రుచికరమైన వంటలు చేసిన విద్యార్థుల తల్లితండ్రులను అభినందించారు. ప్రతి నెల న్యూట్రి డీల్ కార్యక్రమం ద్వారా కాలానుగుణంగా దొరికే పండ్లు, ఆకుకూరలు, కూరగాయలు ప్రతి నెలలో ఒకసారి అందరు విద్యార్థులు విధిగా తినడం అలవాటు చేశామని తెలిపారు.ఈ సందర్భంగా నారాయణ పాఠశాల పాల్వంచ శాఖ ప్రధానోపాధ్యాయులు పూరేటి నరసింహారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో జంక్ ఫుడ్ ని నిషేదించామని, ప్రతి రోజు వాటర్ బెల్ ద్వారా పిల్లలతో విధిగా వాటర్ తాగించడం, విరామ సమయంలో పిల్లలు పండ్లు, క్యారట్, బీట్రూట్, ఇంట్లో తయారు చేసిన పదార్థాలు తినే విధంగా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. మాస్టర్ చెఫ్ పోటీ విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్స్ అందచేశారు. ఈ కార్యక్రమంలో ఈ చాంప్స్ వైస్ ప్రిన్సిపాల్ రుచిత శ్రీ, రహీమా, కళ్యాణి, శైలజ, శ్రీలత, ఉషా, అఫ్రీన్, జాహ్నవి, అలియా, నాగరాణి, వినయ్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ఠ దెబ్బతీసే విధంగా పోస్టులు చేయడం ఆక్షే పనీయం

* **పనీయమని టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్**



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : యూనియన్ నియమావళికి విరుద్ధంగా సోషల్ మీడియాలో సంఘ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా పోస్టులు చేయడం ఆక్షే పనీయమని టి యు డబ్ల్యూ జే 143 రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్కే దయాసాగర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 143 సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ సారథ్యంలో టి జెఎఫ్ ఉద్యమ సంఘంగా ,తదనంతరం టి యు డబ్ల్యూ జే గా రూపాంతరం చెంది క్రమ శిక్షణ గల సంఘం గా ముందుకు సాగుతున్న విషయం సభ్యులందరికీ తెలిసిందే అన్నారు. యూనియన్ కూకట్పల్లి కార్యవర్గం రద్దయిన నేపథ్యంలో నూతన కార్యవర్గం నియామక ప్రకటన తాజాగా రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ ,ప్రధాన కార్యదర్శి అస్కాని మారుతీ సాగర్ ల చేతులమీదుగా వెలువడిందని తెలిపారు. గత కమిటీ పనితీరు సరిగా లేనందున, ఇతర వ్యవహారాలను దృష్టిలో పెట్టుకొని పని చేసే బాధ్యులకు ఇక్కడ బాధ్యతలు అప్పగించాలని రాష్ట్ర కమిటీ గత కొంతకాలం క్రితమే నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలో యూనియన్ మొదటి నుంచి పని చేస్తున్న క్రియాశీలక సభ్యులందరితో చర్చించి మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. యూనియన్ నియమావళికి విరుద్ధంగా, క్రమశిక్షణ రహితంగా ఇష్టానుసారంగా అనని మాటలను అన్నట్లు ప్రచారం చేసి మానసిక ఆనందం పొందుతున్న వారిని ఎట్టి పరిస్థితిలో ఉపేక్షించేది లేదన్నారు. యూనియన్ తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండని వారు యూనియన్ లో స్థానం ఉండదనే విషయాన్ని తెలుసుకుంటే మంచిది. సంఘ నియమావళిని ఇదే రకంగా ఉల్లంఘించిన ఎడల వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని సభ్యత్వాన్ని రద్దు చేయడం జరుగుతుందనే విషయాన్ని వెల్లడిస్తూ, త్వరలోనే టీయూడబ్ల్యూజే సభ్యులుగా ఉన్న అందరం కలిసి పూర్తిస్థాయి కమిటీని నిర్మించుకుందామన్నారు.

# ప్రజావాణి లో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ సత్వరమే పరిష్కరించాలి

* **మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి**



మేడ్చల్ ప్రతినిధి, (ప్రజాస్ఫూర్తి) : ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులకు సూచించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (77) ఫిర్యాదులు అందాయన్నారు.ఈ కార్యక్రమంలో లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియల తో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యల అర్జీలను స్వీకరించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టరు సూచించారు ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలన్నారు.

# ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ చైర్మన్‌గా పట్టోళ్ల నాగి రెడ్డి



కూకట్ పల్లి, (ప్రజాస్ఫూర్తి) : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ చైర్మన్‌గా పట్టోళ్ల నాగి రెడ్డి నియమితులయ్యారు. సోమవారం అధికారిక ప్రకటన వెలువడింది. ఈ నియామకంతో ఆయన ఐదేళ్లపాటు ఈ పదవిలో కొనసాగనున్నారు.ఈ సందర్భంగా నాగిరెడ్డి మాట్లాడుతూ, స్కౌట్స్ , గైడ్స్ కార్యక్రమాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో సమన్వయం చేసుకుంటూ సంస్థను ముందుకు నడిపిస్తానని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు , విశ్వవిద్యాలయాలలో స్కౌట్స్ , గైడ్స్ కార్యక్రమాల అమలు, వృద్ధిని పర్యవేక్షించడంతో పాటు, స్కౌట్ లీడర్లు, ట్రైనర్లు, వాలంటీర్ల శిక్షణ, వారి అభివృద్ధిని పర్యవేక్షించడం ఆయన బాధ్యతలలో ఉన్నాయి. జాతీయ, అంతర్జాతీయ స్కౌటింగ్ మార్గదర్శకాలకు అనుగుణంగా ఈ కార్యక్రమాలు అమలయ్యేలా చూసుకోవడంతో పాటు, రాష్ట్ర, జిల్లా పాఠశాల స్థాయి ఈవెంట్ లను నిర్వహించడం కూడా ఆయన విధులలో భాగమని తెలిపారు. ప్రభుత్వ అధికారులు, విద్యా సంస్థలు , కార్పొరేట్ స్పాన్సర్లతో సమావేశాలలో సంస్థకు ప్రాతినిధ్యం వహించి, మద్దతు, నిధులు సేకరించనున్నారు. స్కౌటింగ్ కార్యకలాపాల ప్రభావాన్ని పెంచడానికి నూతన విధానాలు, ప్రత్యామ్నాయ పద్ధతులను అభివృద్ధి చేసి అమలు చేయనున్నారు. ఆత్మరక్షణ కార్యక్రమాలు, సాహస శిక్షణ, సమాజ సేవా ప్రాజెక్టులను ప్రోత్సహించడంతో పాటు, జాతీయ , అంతర్జాతీయ స్కౌటింగ్ సంస్థలతో అనుబంధాన్ని పెంపొందించడం ఆయన పాత్రలో కీలకమైన అంశాలు అన్నారు. ఈ నియామకం పట్ల స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాగి రెడ్డి నాయకత్వంలో సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# 19న సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: బంజారా కుటుంబాల ఆరాధ్యులు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఈ నెల 19న ఘనంగా నిర్వహించాలని గిరిజన సంఘాల ఐక్య వేదిక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు సోమవారం కొత్తగూడెం క్లబ్బులో జరిగిన ఐక్య వేదిక సమావేశం అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి వేడుకలను 19న లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని ఇల్లందు క్రాస్ రోడ్డు హరిత హోటల్లో నిర్వహించేందుకు నిర్ణయం జరిగిందని తెలిపారు. వేడుకల నిర్వహణకు ప్రభుత్వం తమ సహకారం అందించనుంది, నియోజకవర్గ పరిధిలోని బంజారా కుటుంబాలు అధికసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్తోపాటు జిల్లా ఉన్నతాధికారులు ఈ కార్మిక్రమంలో పాల్గొంటారని సాబీర్ పాషా తెలిపారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు...




మేడిపల్లి, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిదిలోని బుద్దానగర్ లో బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు నగర తొలి మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ప్రత్యేక తెలంగాణ కోసం ఎంతో మంది పోరాడి సాదించ లేని తెలంగాణను కేసిఆర్ రాష్ట్ర ప్రజలందరిని ఏకం చేసి డిల్లీ పెద్దలకు ఇక్కడి ప్రజలు పడుతున్న భాదలు అర్దం అయ్యేలా చేసి రాష్ట్రాన్ని సాదించిన మొనగాడని కొనియాడారు.సాదించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంకు పది సంవత్సరాలు ముఖ్య మంత్రిగా పనిచేసి ఇక్కడి ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చిన మహానుభావుడు కేసీఅర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు జగన్నాథం,మనోరంజన్ రెడ్డి,రంజిత్ రెడ్డి,భిక్షపతి,నర్సిరెడ్డి , మల్లారెడ్డి,రామ్ రెడ్డి,కిషోర్,ప్రమోద్ రెడ్డి,మహేందర్,ప్రభాకర్ రెడ్డి,జగత్ రెడ్డి,సంపత్,సాయి మహేందర్,సతీష్,చిర్ర సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యను అందించాలి..

* యూరో కిడ్స్ స్కూల్ యజమాని రమ్యశ్రీ




కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : క్రమశిక్షణ నైతిక విలువలతో కూడిన విద్యకు తమ స్కూలు ప్రాధాన్యత నిస్తుందని యూరో కిడ్స్ స్కూల్ యజమాని రమ్యశ్రీ పేర్కొన్నారు. స్కూలుకు చెందిన చింతల్, గాజుల రామారం బ్రాంచీలకు సంబంధించి యాన్యువల్ డే ఉత్సవాలను కూకట్పల్లి పాఠశాలలో సోమవారవ ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులు దాగి ఉన్న సృజనాత్మకత ను వెలికి తీసి లక్ష్యాలకు అనుగుణంగా విద్యను నేర్పడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు పాటలు ఆహుతులను విశేషంగా అలరించాయి ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరై తమ చిన్నారులను ప్రోత్సహించారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం



రాజాపేట , ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల, కళాశాలలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యం లో బీజేపీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజార్టీ తో గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. టీచర్స్ సమస్యల్ని పరిష్కరించడానికి పోరాటం చేసే వక్తి. దేశం లోని మధ్యతరగతి, బడుగు వర్గాల గురించి ఆలోచన చేసే పార్టీ బీజేపీ అని పన్నెండు లక్షల వరకూ పన్ను రాయితీ కలిపించి పెదవర్గాలను అదుకున్నది మోడీ అని బీజేపీ జిల్లాఅధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు, కస్తూరి మధురిచంద్ర, మండలమహిళా అధ్యక్షురాలు బూరుగు మౌనిక బురుగు రాణి, కాయితి బాల్ రెడ్డి,దాచేపల్లి శ్రీనివాస్,జెన్నసిద్దులు, చిగుళ్ళ బీరప్ప,అంకతి భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా... నందనం దివాకర్ జన్మదిన వేడుకలు



జగద్గరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : భాగ్యనగర్ శివాజీ సేవ సమితి అద్యక్షులు బి జె పి ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం దివాకర్ యాభై ఐదవ జన్మదినోత్సవ వేడుకలు సోమవారం రంగారెడ్డినగర్ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో నాయకులు, అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భముగా ప్రముఖ కవి ఆత్మీయ భారతీ సాహిత్య సేవ సంస్థ అధ్యక్షులు మానస టూల్ టెక్ అదినేత ,పుడమి రత్న అవార్డు గ్రహిత వాకిటి రామ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా శాలువతో సత్కరించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసారు .ఈ సందర్బంగా దివాకర్ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి,నా పుట్టినరోజు సందర్బముగా శుభాకాంక్షలు తెలిపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,నిత్యం అలుపెరగని సేవలతో ముందుంటూ ప్రతి సంవత్సరం వీర శివాజీ జన్మదిన వేడుకలు నిర్వహిస్తూ ,విశిష్ట సేవలందిస్తున్న ప్రముఖులను గుర్తించి ఛత్రపతి శివాజీ జాతీయ పురస్కారాలు అందిస్తున్నారని కొనియాడారు. దైవ సమానులైన తల్లితండ్రుల దివ్యాశీస్సులతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుతూ,అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో నారాయణ ,సంజీవ్,మున్నా గొపాల్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# రాహుల్ గాంధీ కులం, మతం గురించి బీజేపీ ప్రశ్న... మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం




రాహుల్ గాంధీది ఏ కులం? ఏ మతం? అని ప్రశ్నించిన బీజేపీ నేతలపై తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ గురించి మాట్లాడే నైతిక హక్కు బీజేపీ నేతలకు లేదని ఆయన అన్నారు. మతాన్ని లేదా కులాన్ని చూడకుండా ప్రజలను ఐక్యంగా చూడటమే కాంగ్రెస్ పార్టీ ఉద్దేశమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఆయన అన్నారు.బీసీ వర్గాలను బీజేపీ మోసం చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన అంశాన్ని వారు తప్పుపడుతూ, తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా కులగణన చేపట్టకుండా బీసీలకు బీజేపీ అన్యాయం చేస్తోందని ఆయన అన్నారు. హిందువుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు.కాగా, కులగణనను బీఆర్ఎస్, బీజేపీ నేతలు తప్పుపడుతున్నారు. ఈ క్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులం గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. దీనిపై బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అర్హులైన ప్రతి విద్యార్థి ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలి

: **జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**

ప్రజా స్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: అర్హులైన విద్యార్థులందరూ ప్రధానమంత్రి ఇంటర్న్ షిప్ పథకం కు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఇంటరన్ షిప్ ఎంపికైన విద్యార్థులకు నెలవారీ భత్యం 5000, ఒకసారి 6000 మంజూరు చేయడం జరుగుతుందన్నారు. 12 నెలల ఇంటర్న్ షిప్ కాలవ్యవధిలో కనీసం ఆరు నెలలు ఉద్యోగ శిక్షణ మరియు వాస్తవ ప్రపంచ అనుభవాన్ని, అతి పరమైన వాణిజ్య నెట్వర్క్లను రూపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరచడం జరుగుతుందని తెలిపారు. ఈ ఇంటర్న్ షిప్ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి 21 నుండి 24 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండి, కుటుంబంలో ఎవ్వరూ ప్రభుత్వ ఉద్యోగై ఉండరాదని తెలిపారు. విద్యార్హతలు 10వ, 12వ, ఐటిఐ, పాలిటెక్నిక్, డిప్లమా లేదా డిగ్రీ కలిగి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో (202324)లో కుటుంబ సంవత్సరాల ఆదాయం 8 లక్షల లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు https://pminternship.mca.gov.in ద్వారా మీ ఆసక్తుల ఆధారంగా వివిధ రంగాల్లో అవకాశాలను అన్వేషించి గరిష్టంగా ఐదు ఇంటర్న్ షిప్ ల ను




ఎంచుకొని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత దరఖాస్తును సమర్పించాలని తెలిపారు. మీ పరిధిలోని యువత నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, స్వాతంత్రం పొందడానికి, వారి భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవడానికి ఈ సువర్ణ అవకాశాన్ని ఉపయోగించుకునేలా అందరూ ప్రోత్సహించాలని తెలిపారు. ఈ ఇంటరన్ షిప్ మొదటి దశలో ఇప్పటికే 2.5 లక్షలకు పైగా దరఖాస్తులు సమర్పించారని, రెండవ దశలో భాగంగా దరఖాస్తుల ప్రక్రియ తేది 12022025 నుండి 1103 2025 వరకు కొనసాగుతుందని ఈ అవకాశాన్ని ఆసక్తి గల వారందరూ అద్వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ పథకం దరఖాస్తు కు సంబంధించి సహాయం కోసం టోల్ ఫ్రీ నెంబర్ 1800116090 లేదా https://pminternship.mca.gov.in కు సంప్రదించగలరని కలెక్టర్ తెలిపారు.

# ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టిన మహా నాయకుడు కేసీఆర్

- **చౌటుప్పల్ లో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు**

చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమి కొట్టి.. మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా తాగునీరు అందించిన మహా నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం పైలాన్ పార్క్ లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కాటి నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 71వ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. బీఆర్ఎస్ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు బ్రెడ్డు,



పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గత సమైక్య పాలనలో ఉమ్మడి నల్గొండ జిల్లా పాలిట శాపంగా మారిన ఫ్లోరోసిస్ వ్యాధిని అప్పట్లోనే గ్రామ గ్రామాన తిరుగుతూ ఇక్కడి ప్రజల కష్టాలను చూసిన వ్యక్తి కెసిఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, తెలంగాణ ముఖ్యమంత్రి అయిన వెంటనే ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమికొట్టాలని దృఢ సంకల్పంతో దేశానికి రోల్ మోడల్ గా ఇంటింటికి మంచినీరు పథకాన్ని అందించాలని సంకల్పించాలని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో వాటర్ గ్రిడ్ పైలాన్ ను ఆవిష్కరించి, ఫ్లోరోసిస్ భూతాన్ని తరిమి కొట్టి ఇంటింటికి తాగు జలాలు అందించిన ఘనత కేసిఆర్ సొంతమన్నారు. తెలంగాణ జాతిపిత కేసీఆర్ అని, కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, అల్మాస్ పేట కృష్ణ, ఢిల్లీ మాధవరెడ్డి, గుండెబోయిన వెంకటేష్ యాదవ్, తాడూరి పరమేష్, ఊడుగు మల్లేశం గౌడ్, చిన్నం బాలరాజుకురుమ, కొత్త పర్వతాలుయాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, జే జే రెడ్డి, మెట్టు మహేశ్వర్ రెడ్డి, సుర్వి మల్లేష్ గౌడ్, కొయ్యడ శేఖర్, అతహర్ పాషా, వేణుగోపాల్ గౌడ్, వెల్వర్తి యాదగిరి, గంగాదేవి రమేష్ బాబు, సమిరెడ్డి జనార్ధన్ రెడ్డి, దొడ్డి శ్రీశైలంకురుమ, కే చలమంద రాజు, చెవగోని మహేష్ గౌడ్, మున్నా, ముషీర్ తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రజాస్ఫూర్తి,భద్రాద్రి కొత్తగూడెం: పాల్వంచ ఆశ్రమ వసతి గృహంలో చేపడుతున్న పనుల పురోగతిని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వసతి గృహం మరియు పాఠశాలల్లో చేపడుతున్న విద్యుకరణ పనులు, మరుగుదొడ్ల మరమ్మత్తులు పనులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 11 మరుగుదొడ్ల మరమ్మత్తులు రేపటి లాగా పూర్తిచేసి, విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చి మిగతా మరుగుదొడ్ల మరమ్మత్తుల పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



విద్యార్థులు బట్టలు ఆరబట్టేందుకు గాను ఏర్పాటుచేసిన పైప్ ఫిట్టింగ్ , తాడు పనులను చూసి సంతృప్తి వ్యక్తం చేసి, జిల్లాలోని మిగతా వసతి గృహాల్లో కూడా ఇదే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. విద్యార్థులకు ఏర్పాటుచేసిన బెడ్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని బెడ్లు అందుబాటులోకి వచ్చినవి,ఇంకా ఎన్ని రావలసి ఉన్నది అని ఆరా తీశారు. విద్యార్థుల అందరికీ సరిపడా బెడ్లను ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. వసతి గృహంలో చేపడుతున్న పైప్ లైన్ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట డి డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ, ప్రధానోపాధ్యాయుడు బద్రు , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# మళ్లీ కెసిఆరే కావాలంటున్న ప్రజలు

* **టిఆర్ఎస్ అధ్యక్షులు సట్టు తిరుమలేష్**

రాజపేట, (ప్రజాస్ఫూర్తి) : ముఖ్యమంత్రిగా మళ్లీ కెసిఆరే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని రాజపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా సోమవారం రాజపేట మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ కూడలి వద్ద బాణాసంచా కాల్చి, మిఠాయి పంపిణీ చేసి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆసుపత్రులలో పండ్లు పంపిణీ చేశారు, అలాగే మొక్కలు నాటి కెసిఆర్ జన్మదినం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశం, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, మాజీ మదర్ డైరీ డైరెక్టర్ చింతల పూరి వెంకట్రాంరెడ్డి , మండల పార్టీ సెక్రటరీ జనరల్ సందెల భాస్కర్ గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర గోకుల జస్వంత్, మర్ల నాగరాజు, గోపగాని యాదగిరి గౌడ్, మడోత్ లక్ష్మణ్ నాయక్, బిల్లకుదురు రాజు, మండల పార్టీ ఉపాధ్యక్షులు బోగ హరినాథ్, రాము నాయక్, సందెల వెంకటేశం, అంకతి సుదర్శన్, ఆకిరెడ్డి నరసింహులు, అంకతి రాజేశ్వర్, తాజా మాజీ నరసాపురం సర్పంచి నాగిర్తి గోపి, యాదాద్రి భువనగిరి జిల్లా మాజీ ప్రజా ప్రతినిధుల ఫోరం అధ్యక్షులు బోంగోని ఉప్పలయ్య, చింతల దాసు, కూతురు లింగం, సగ్గు బాలరాజు, ఉల్లి రమేష్, ఎర్ర ఉపేందర్, ముదిరాజు సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి, యాదాద్రి భువనగిరి జిల్లా బుడిగ జంగాల అధ్యక్షులు చింతల రాజు, నీల బాలకిషన్, కుంభ కర్ణాకర్, జానకి రాములు, లచ్చు నాయక్, మోత్కుపల్లి బాలకృష్ణ , కాకల చిన్న ఉపేందర్, గొల్ల రాజయ్య, కూర ఉప్పలయ్య, తాడూరు రవి, భూపతి బాలకిషన్, భూపతి బాలరాజు, ముఖ్య కార్యకర్తలు నాయకులు, ప్రజలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. రాజపేటలో ప్రదర్శన నిర్వహించారు.

# ఊట్కూరు అశోక్ గౌడును సన్మానించిన ఎంపీ ఈటెల



రాజాపేట, ప్రజా స్ఫూర్తి : రాజాపేట మండల కేంద్రానికి చెందిన ఊట్కూరు అశోక్ గౌడు యాదాద్రి భువనగిరి బిజెపి జిల్లా అధ్యక్షులుగా నియమితులైన సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఊట్కూరు అశోక్ గౌడు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కె చంద్ర శేఖర్ రావు జన్మదిన వేడుకలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : బీఆర్ఎస్ అధినేత,తెలంగాణ బాపు, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కె చంద్ర శేఖర్ రావు 71వ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 17వ డివిజన్ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరై కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు బద్రి,డివిజన్ బీఆర్ఎస్ పార్టీ జాయింట్ సెక్రటరీ సురేష్,బిసి చందు ,సీనియర్ సిటీజాన్ సభ్యుడు సుబ్బారావు . కమల్, సురేష్, నిమ్మరాజు, అన్వేష్, కర్ణాకర్ , కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు










కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని జిహెచ్ఎంసి డివిజన్లో, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీళ్లు, నిధులు, నియామకాల్లో అడుగడుగునా అబాసుపాలైన తెలంగాణ ప్రాంతాన్ని, సమాజాన్ని మలిదశ ఉద్యమంతో ఒక్కతాటి పైకి తెచ్చి స్వరాష్ట్ర కలను నెరవేర్చి రాష్ట్రం సాధించిన పది సంవత్సరంలోనే దేశంలోనే అభివృద్ధిలో, సంక్షేమంలో అగ్ర పదాన నిలిపిన మహానుభావుడు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు.

*** గాజులరామారం డివిజన్ లో....**

గాజులరామారం డివిజన్ మల్లారెడ్డి నగర్ నందు నిర్వహించిన కెసిఆర్ జన్మదిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరిష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్రాజ్, అడ్వకేట్ కమలాకర్ లతో పాటు పలువురు నాయకులు,మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*** జగద్గిరిగుట్ట డివిజన్లో....**

జగద్గిరిగుట్ట డివిజన్ లాస్ట్ బస్ స్టాప్ బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించగా ఈ వేడుకల్లో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, సీనియర్ నాయకులు అజమ్, జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

*** రంగారెడ్డి నగర్ డివిజన్లో**

రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో నిర్వహించిన తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల్లో డివిజన్ కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్, వార్డ్ సభ్యులు లక్ష్మణ్ గౌడ్, నాయకులు యాదిరెడ్డి, మహిళా నాయకురాలు మామి, కరుణా తదితరులు పాల్గొన్నారు.

*** చింతల్ డివిజన్ పరిధిలో....**

చింతల్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ గారి జన్మదిన వేడుకల్లో భాగంగా రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో సీనియర్ నాయకులు కెపి. వెంకటేష్, ఆకుల ప్రభాకర్ గుప్తా, మహేశ్వర్ రెడ్డి, యాదిరెడ్డి, కె. జగన్ గౌడ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

*** సూరారం డివిజన్ పరిధిలో....**

తెలంగాణ సాధకులు, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు సూరారం డివిజన్ పరిధి టీఎస్ఐఐసీ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్ కార్యాలయంలో కేకును కట్ చేశారు. అనంతరం సీనియర్ సిటిజన్ సభ్యులకు, మహిళలకు శాలువాలు కప్పి పండ్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, మహిళా అధ్యక్షురాలు హేమలత రెడ్డి, కాలనీ అధ్యక్షులు చెక్క సురేష్, సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు భాస్కర్ రాజు, సీనియర్ నాయకులు ఫిరోజ్, నేతి రాజా, ఆర్టీసీ లక్ష్మీనారాయణ, బషీర్, ముకుందరావు తదితరులు పాల్గొన్నారు.

*** సుభాష్ నగర్ డివిజన్ పరిధిలో....**

సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకల్లో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి పాల్గొని పిల్లలు, బిస్కెట్లు, చాకోలెట్లను పంపిణిచేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కెసిఆర్ గారి జన్మదిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్ పాల్గొని పిల్లలకు పండ్లు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో డివిజన్ ప్రధాన కార్యదర్శి శివాజీ, సీనియర్ నాయకులు అనిల్ కుమార్, జగతయ్య, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, జహంగీర్, దుర్గారావు, భాస్కర్ రెడ్డి, నాని, మల్లారెడ్డి, ఇస్మాయిల్, రాంబాబు, వాజీద్, రాములు యాదవ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

*** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో...**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు కుత్బుల్లాపూర్ డివిజన్లోని రామకృష్ణ నగర్ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సూర్యప్రభ, డివిజన్ అధ్యక్షులు దేవరకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు కిషోర్ చారి, సదానంద్ చారి, డివిజన్ కి చెందిన పలువురు నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*** జీడిమెట్ల డివిజన్ పరిధిలో....**

బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఇంటిగ్రేటెడ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్ రెడ్డి, కాలే నగేష్, ఆటో బలరాం, కుంటి మల్లేష్, మాధవ రెడ్డి, చంద్రా రెడ్డి, స్టిష్, కాలే గణేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

*** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో....**

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద నిర్వహించిన వేడుకల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో కార్యాలయం ఆవరణలో 71 మొక్కలు నాటి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు రాఘవేంద్రరావు, బాలాజీ నాయక్, సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, చంద్రగిరి జ్యోతి సతీష్, టిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, యువజన విభాగం అధ్యక్షులు ప్రవీణ్, పలు డివిజన్ల అధ్యక్షులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

*** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో...**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని శంభీ పూర్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో భాగంగా దుండిగల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ గారి ఆధ్వర్యంలో నాయకులు 71 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## మేడ్చల్‌లో ఘోరం.. మేనమామను కత్తితో పొడిచి చంపిన బాలుడు

హైదరాబాద్: మేడ్చల్ మండలం కిష్టాపూర్‌లో దారుణం చోటుచేసుకుంది. 16 ఏళ్ల బాలుడు తన సొంత మేనమామను కత్తితో పొడిచి దారుణంగా హత్య చేయడం కలకలం రేపింది. వెంకటరమణ గొంతు కోసి హత్య చేసిన అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారైనట్లు సమాచారం. నిందితుడు హత్యకు గురైన వ్యక్తి అక్క కొడుకే కావడం గమనార్హం. పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఈ హత్యకు కుటుంబ కలహాలే కారణమని భావిస్తున్నారు.

## ఎల్బీనగర్ డీసీపీ తీరుపై మధుయాష్కీ ఆగ్రహం

హైదరాబాద్: ఎల్బీనగర్ డీసీపీ తీరుపై కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ మధుయాష్కీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుల్ టైం ల్యాండ్ పంచాయతీలో డీసీపీ బిజీగా ఉన్నారంటూ వ్యాఖ్యానించారు. శాంతి భద్రతలపై పార్ట్‌టైంగా పనిచేస్తారని ఆరోపించారు. డీసీపీ తీరును సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. తీరు మార్చుకుంటే మంచిదని.. లేదంటే సీఎం చర్యలు తీసుకుంటారని మధుయాష్కీ హెచ్చరించారు.



## చిలుకూరు ఆలయ పూజారిపై దాడి కేసు
## వీరరాఘవరెడ్డికి పోలీస్ కస్టడీ

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయం ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై దాడి కేసులో నిందితుడు వీరరాఘవరెడ్డికి కోర్టు మూడు రోజుల పోలీస్ కస్టడీకి అనుమతించింది. వారం రోజుల పాటు తమ కస్టడీకి ఇవ్వాలని రాజేంద్రనగర్ కోర్టులో పోలీసులు



పిటిషన్ వేయగా.. రేపట్నుంచి మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతించింది. వీరరాఘవరెడ్డిని పోలీస్‌కస్టడీకి ఇవ్వొద్దని అతడి తరపు న్యాయవాది వాదనలు వినిపించారు. బెయిల్ ఇవ్వాలని కోరారు. వాదనలు ముగిసిన అనంతరం నిందితుడికి మూడు రోజుల కస్టడీకి అనుమతిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## కేసీఆర్ మళ్లీ... సీఎం కావాలన్నది ప్రజల ఆకాంక్ష : కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ జాతికి మాజీ సీఎం కేసీఆర్ (KCR) హీరో అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ (KTR) అన్నారు. కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ భవన్‌లో వేడుకలు నిర్వహించారు. 71 కిలోల భారీ కేక్‌ను కేటీఆర్, భారాస నేతలు కట్ చేశారు. అనంతరం కేటీఆర్ మాట్లాడారు. ''కేసీఆర్.. తెలంగాణ కారణజన్ముడు. ఆయన మళ్లీ సీఎం కావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు గట్టిగా పనిచేద్దాం. రానున్న మూడున్నరేళ్లు 60 లక్షల గులాబీ దండు.. ఇదే



లక్ష్యంతో ముందుకెళ్లాలి'' అని కేటీఆర్ పిలుపునిచ్చారు.



# పెద్దగట్టు జాతరకు 200ఏళ్ల చరిత్ర







**దురాజ్‌పల్లి పెద్దగట్టు జాతర.. తెలంగాణలో జరుపుకునే రెండో అతిపెద్ద జాతర. యాదవుల కులదైవంగా ప్రసిద్ధిగాంచిన పెద్దగట్టు లింగమంతులస్వామిని కొలుస్తూ చేసే ఉత్సవం ఇది. ఈ జాతర ఆదివారం రాత్రి ఘనంగా ప్రారంభమైంది. మేడారం తర్వాత తెలంగాణలో జరిగే అతిపెద్ద జాతర కూడా ఇదే. ఈ గొల్లగట్టు జాతర రెండేళ్లకు ఒకసారి జరుగుతుంది. ఇందులో పాల్గొనడం కోసం దేశ నలుమూలల నుంచి అనేక మంది బక్తులు దురాజ్‌పల్లికి చేరుకుంటారు. ఈ జాతర జరిగినన్ని రోజులు భక్తుల స్మరణలతో ఆ ప్రదేశమంతా మారుమోగుతుంది. ఆ లింగమంతుల స్వామిని భక్తిపారవశ్యంతో లింగా.. ఓ లింగా అంటూ భక్తులు స్మరించుకుంటారు. ఈ జాతరను నిర్వహించడానికి ప్రభుత్వం కూడా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుంది. భారీ భద్రతతో పాటు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తుంది. అధిక రద్దీ ఉండటంతో తమ చేతివాటం ప్రదర్శించాలనుకునేవారికి చెక్ పెట్టే వి**

**భద్రతా సిబ్బందితో రక్షణ కల్పిస్తుంది. ఈ జాతరలో పాల్గొనడానికి భక్తులు సుదూర ప్రాంతాల నుంచి కూడా తరలివస్తారు. ఈ జాతరకు దాదాపు 200 సంవత్సరాల చరిత్ర ఉంది.**

## భక్తుల కోసం కొండ దిగిన దేవుడు

ఈ జాతర గురించి స్థానికంగా అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. స్థల పురాణం ప్రకారం.. రాష్ట్రకూట వంశానికి చెందిన ధ్రువుడు తన పేరిట ఇక్కడ గ్రామాన్ని నిర్మించాడనీ, అదే కాలక్రమంలో దురాజ్‌పల్లిగా మారిందని అంటారు. కాకతీయుల కాలంలో ఉండ్రు కొండపై శివకేశవులు ఆలయాలు ఉండేవి. ఇక్కడ ఏటా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించేవారు. ఈ ఉత్సవాల్లో మొక్కులు చెల్లించేందుకు గుట్టకు వచ్చిన ఓ గర్భిణి పైకి ఎక్కుతుండగా జారిపడి మరణించిందని, ఈ ఘటనకు చలించిపోయిన స్వామివారు భక్తులకు వీలుగా ఉండేట్లు పాలసేర్లయ్య గుట్టపై లింగమంతుల స్వామిగా వెలిశారని స్థానికులు చెబుతారు. రెండేళ్లకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజులు ముందు దిష్టి పూజ మహోత్సవం జరుగుతుంది. మాఘ శుద్ధ పాడ్యమి తర్వాత వచ్చే రెండో ఆదివారం దిష్టి కుంభాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా చీకటాయపాలెం నుంచి దేవరపెట్టెను తీసుకురాగా.. సూర్యాపేట నుంచి మకరతోరణం ఇతర ఆభరణాలు పెద్దగట్టుకు తీసుకొచ్చి అలంకరిస్తారు.

## ఎరుపు దుస్తుల్లో పురుషులు

రెండేళ్లకు ఒకసారి జరిగే లింగమంతుల జాతర ప్రారంభానికి 15 రోజులు ముందు దిష్టి పూజ మహోత్సవం జరుగుతుంది. మాఘ శుద్ధ పాడ్యమి తర్వాత వచ్చే రెండో ఆదివారం దిష్టి కుంభాన్ని ఉమ్మడి వరంగల్ జిల్లా చీకటాయపాలెం నుంచి దేవరపెట్టెను తీసుకురాగా.. సూర్యాపేట నుంచి మకరతోరణం ఇతర ఆభరణాలు పెద్దగట్టుకు తీసుకొచ్చి అలంకరిస్తారు. ప్రతీ ఆది, సోమవారాల్లో పూజలు జరుగుతుంటాయి. ఆదివారం ప్రారంభమైన ఈ జాతర ఐదు రోజుల పాటు జరుగుతుంది. ఈ జాతరలో మగవాళ్లు ఎరుపు రంగు బనియన్, గజ్జెలు కుట్టిన లాగులు ధరించి కాళ్లకు గజ్జెలు, చేతిలో అవుసరాలు పట్టుకుని డిల్లెం బల్లెం శబ్దాల నడుమ లయబద్ధంగా నడుస్తూ ఒలింగా... ఓ లింగా ........ అంటూ హోరెత్తిస్తారు.

## మహిళలకు సంతాన ప్రాప్తి

మహిళలు తడి బట్టలతో పసుపు, కుంకుమ, పూలదండలు, అగరొత్తులతో అలంకరించిన మంద గంపను నెత్తిన పెట్టుకుని నడుస్తుంటారు. సంతానంలేని మహిళలు బోనం కుండ ఎత్తుకుంటారు. దేవుడికి బలిచ్చే గొర్రెపొటేల్‌ను తీసుకొస్తారు. ఇక్కడికి రావడానికి ముందుగానే గొర్రెపొటేల్‌కు స్నానం చేయిస్తారు. పూలదండ వేసి, పసుపు, కుంకుమ బొట్లుపెట్టి దేవుడు ఉన్న దిక్కువైపు వదిలేస్తారు. గొర్రె జల్తి ఇవ్వగానే మొక్కు తీర్చుకుంటారు. లింగమంతుడు సహా చౌడేశ్వరి (సౌడమ్మ, చాముండేశ్వరి), గంగాభవాని, యల మంచమ్మ, అకుమంచమ్మ, మాణిక్యాలదేవులకు పూజచేస్తారు.

## మాంసం వాసన తెలియని లింగమంతుడు

లింగమంతుడు శాకాహారి కావడంతో ఆయనకు నైవేద్యం (శాకాహారం) సమర్పిస్తారు. మిగిలిన దేవతలకు జంతుబలితో మొక్కు చెల్లిస్తారు. రెండేళ్లకోసారి జరిగే ఈ ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా.. భక్తజన లింగనాదాల మధ్య ప్రారంభమవుతాయి. రాష్ట్రం నలుదిక్కుల నుంచే కాక.. ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి కూడా భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటున్నారు. సుమారు 15 లక్షలకు పైగా భక్తులు ఈ జాతరకు వస్తుంటారు.

## ఐదు రోజుల కార్యక్రమాలివే

జాతర జరిగే తొలిరోజు భక్తులు రాత్రి తమ ఇళ్లలో గంపలు వెళ్లదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సంప్రదాయ ఆయుధాలు తీసుకుని రాత్రికి లోపే ఇక్కడకు చేరుకున్నారు. రెండోరోజు. యాదవ పూజారులు పోలు ముంతలు.. బొట్లు.. కంకణ అలంకరణలు చేయగా.. మహిళలు తెల్లవారుజామునే బోనం వండుకుని లింగమంతులస్వామికి నైవేద్యం సమర్పిస్తారు. మిగతా దేవతలకు జంతుబలులు సమర్పిస్తారు. మూడో రోజున చంద్రపట్నం వేస్తారు. బియ్యంపిండి, పసుపు కలిపిన పదార్థంతో ఆలయాల ఎదుట ముగ్గు వేసి నాలుగువైపులా ముంత గురుగులు పెట్టి దీపాలు వెలిగిస్తారు. నాలుగో రోజు నెలవారం. దిష్టి పూజ రోజు పెట్టిన దేవరపెట్టెను తొలగించి గట్టు సమీపంలోని కేసారం గ్రామానికి తీసుకెళ్లి అక్కడ నిలుపుతారు. దానిని తర్వాత వచ్చే జాతరకు తీసుకొస్తారు. ఐదో రోజు... మూల విరాట్ అలంకరణకు ఉపయోగించే మకరతోరణం తొలగిస్తారు. ఇలా ఐదు రోజుల పాటు ఈ జాతర మహా వైభోగంగా జరుగుతుంది.










## హీరోగా తమన్.. హీరోయిన్ ఎవరంటే?

టాలీవుడ్‌లోని స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ల లిస్ట్‌లో తమన్ పేరు టాప్3లో ఉంటుంది. ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలకు మ్యూజిక్ అందించి.. మోస్ట్ వాంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్‌గా నిలిచాడు. మ్యూజిక్ ఇండస్ట్రీలో తమకు ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. కానీ తాజాగా థమన్ తన అభిమానులకు సర్ ప్రైజ్ ఇచ్చే న్యూస్ ను రెడీ చేశారు. తమిళంలో స్టార్ నటుడు అథర్వ ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఇదియం మురళీ' చిత్రంలో థమన్ మరో హీరో పాత్రను పోషిస్తుండటం విశేషం. అయితే థమన్ 22 ఏళ్ల తర్వాత ఇలా ఫుల్ లెన్త్ రోల్ నటిస్తుండటంతో అభిమానులు ఫుల్ ఖుషీ అవుతున్నారు. 2003లో విడుదలైన ఎస్ శంకర్ 'బాయ్స్' చిత్రంలోని నాలుగు మెయిన్ లీడ్ రోల్స్ లో ఒక లీడ్ రోల్ లో నటించి మెప్పించారు. ఇక ఇన్నాళ్లకు మళ్లీ తమిళ చిత్రంతో వెండితెరపై సందడి చేయబోతున్నారు థమన్. ఈ చిత్రంలో సచిన్ అనే పాత్రలో నటిస్తున్నారు. అయితే.. తమిళంలో థమన్ చేస్తున్న 'ఇదియం మురళీ' చిత్రంలో ఆయనకు జోడీగా నటిస్తున్న హీరోయిన్ ఎవరనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఈ మేరకు ఫీమేల్ సింగర్ జోనితానే థమన్ పాత్రకు హీరోయిన్ గా నటిస్తోందని తెలుస్తోంది. ఈమెకు ఇదే మొదటి సినిమా కావడం విశేషం. తమిళ నటుడు అథర్వ ప్రోత్సాహంతో జోనితా సింగర్ నుంచి నటిగా ప్రమోషన్ పొందింది. ఈ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ పలు కారణాలతో వాయిదా పడుతూ వస్తోంది. 2025 జూన్ లేదా జులైలో విడుదల కానుంది. ఇక ఈ చిత్రానికి థమనే సంగీతం అందిస్తున్నారు. ఓవైపు నటిస్తూనే మరోవైపు సంగీతం అందిస్తుండటం విశేషం.

## '96' సినిమా విజయ్ కోసం రాయలేదు

విజయ్ సేతుపతి, త్రిష జంటగా నటించిన రొమాంటిక్ లవ్ స్టోరీ మూవీ '96'. ఈ సినిమాకు సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. సినీ ప్రేమకులను ఆకట్టుకోవడంలో '96' సినిమా 100శాతం సక్సెస్ అయింది. ఈ మూవీలో విజయ్ సేతుపతి యాక్టింగ్ అందరినీ కట్టిపడేసింది. ఈ క్రమంలోనే ఈ కథను విజయ్ సేతుపతి కోసమే రాశారన్న ప్రచారం కూడా చాలా కాలం జరిగింది. ఇప్పటికి కూడా ఈ సినిమా టిపిక్ వచ్చిన ప్రతిసారి ఈ అంశం తెరపైకి వస్తుంటుంది. అయితే తాజాగా ఈ ప్రచారానికి ఆ సినిమా తర్శకుడు ప్రేమ్ కుమార్ ఫుల్ స్టాప్ పెట్టారు. ఈ సినిమా కథ రాసింది అసలు విజయ్ సేతుపతి కోసం కాదని చెప్పి అందరికీ పెద్ద షాక్ ఇచ్చారు. "96' చిత్రాన్ని తొలుత హిందీలో తెరకెక్కించాలనుకున్నా. ఆ మార్కెట్‌కు అనుగుణంగా కథ సిద్ధం చేశా. అభిషేక్ బచ్చన్‌ను హీరోగా పెట్టి ఈ సినిమా రూపొందించాలనుకున్నా. అయితే ఆ సమయంలో అభిషేక్‌ను ఏవిధంగా సంప్రదించాలో నాకు తెలియలేదు. ఆయనకు సంబంధించిన కాంటాక్ట్స్ కూడా నా వద్దలేవు" అని అన్నారు.








## జక్కన్న, సందీరెడ్డి సినిమాల్లో లాజిక్ నిల్: కరణ్

రాజమౌళి, సందీప్ రెడ్డి వంగా ఇంటర్నేషనల్ లెవెల్లో ఫ్యాన్ బేస్ ఉన్న దర్శకుల్లో వీరి పేర్లు టాప్‌లో ఉంటాయి. బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాలతో రాజమౌళి ప్రపంచం మొత్తాన్ని ఔరా అనిపిస్తే, ఒక్క యానిమల్ సినిమాతో సందీఫ్ ప్రపంచాన్ని రఫ్ఫాడించాడు. వారికి తెలుగులోనే కాకుండా హిందీ బెల్ట్‌లో డైహార్ట్ ఫ్యాన్స్ కూడా ఉన్నారు. అలాంటి వారిపై బాలీవుడ్ స్టార్ నిర్మాత కరణ్ జోహార్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ ఇద్దరు దర్శకులు చేసిన సినిమాలను హిందీలో పంపిణీ చేసి కోట్లు గడించిన కరణ్.. ఇప్పుడు వాళ్ల సినిమాలపైనే సెటైరికల్‌గా మాట్లాడటం కాస్తంత విడ్డూరంగా ఉంది. వీరి సినిమాల్లో లాజిక్కే ఉండదంటూ తాజా ఇంటర్వ్యూలో చెప్పాడు. రాజమౌళి దర్శకత్వం వహించిన సినిమాలను చూస్తే... అందులో అసలు లాజిక్కే ఉండదని తేల్చేశాడు కరణ్ జోహార్. అలానే ఈ మధ్య వచ్చిన 'యానిమల్' సైతం అలాంటి సినిమానే అన్నాడు. "రాజమౌళి, సందీప్ రెడ్డి వంగ.. ఈ ఇద్దరు దర్శకులు తీసిన సినిమాల్లోని సన్నివేశాలు సహజత్వానికి దూరంగా ఉంటాయి. అస్సలు లాజికల్ గా ఉండవు. కానీ తెరమీద ఆ సీన్స్ చూస్తున్నప్పుడు ప్రేక్షకులకు ఆ విషయం అర్థం కాదు... దానిని పట్టించుకోకుండా ఆ సన్నివేశంలో మమేకమైపోతారు. దర్శకుడికి తాను రాసుకున్న సీన్స్ మీద కన్విక్షన్ ఉంటేనే ఇలాంటివి తీయగలడు, ప్రేక్షకులను మైమరిపించగలడు. ఈ ఇద్దరు దర్శకులలో ఆ క్రియేటివిటీ బాగా ఉంది. అందుకే వాళ్ళ సినిమాల్లో లాజిక్స్ కోసం జనాలు వెతకరు సరికదా వాటిని ఎంజాయ్ చేస్తూ ఘన విజయాలను కట్టబెడుతున్నారు" అంటూ ముక్తాయింపు ఇచ్చాడు. అయితే కరణ్.. తెలుగు దర్శకులను పొగిడాడా? విమర్శించాడా? అన్నది మాత్రం తెలలేదు.

## జాన్వీ మనసంతా దక్షిణాదిపైనే

టాలీవుడ్ అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల కూతురు జాన్వీ కపూర్ కూడా తల్లిబాటలోనే నడుస్తున్నట్లుంది. బాలీవుడ్‌లో పలు సినిమాలు చేసి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్న ఈ చిన్నది.. ప్రస్తుతం సౌత్ బెల్ట్‌పై మనసుపారేసుకుంది. ఇటువైపు అవకాశాల కోసం తెగ కష్టపడుతోంది. దక్షిణాది సినిమాల్లో కనిపించడం కోసం ఉబలాటపడుతోంది. ఇప్పటి వరకు బాలీవుడ్ లో ఎన్ని సినిమాలు చేసినా కూడా రాని క్రేజ్, ఒక్క దేవర తో సౌత్ లో వచ్చిన క్రేజ్, ఫ్యాన్స్ మ్యాడ్ నెస్ చూసి ఫిదా అయ్యింది బ్యూటీ. అందుకే సౌత్ ఇండస్ట్రీపై ఫుల్ ఫోకస్ చేస్తోంది. ధడక్ తో కెరీర్ స్టార్ట్ చేసిన జాన్వీ గుంజన్ సక్సేనా, గుడ్ లక్ చెరీ, మిలీ, మిస్టర్ అండ్ మిసెస్ మహీ చిత్రాలతో నటన పరంగా ఓకే అనిపించుకుంది కానీ కమర్షియల్ హీరోయిన్ గా ఆమెను మార్చలేకపోయాయి. దేవర ఆ లోటు తీర్చడంతో తెలుగులో భారీ ఆఫర్ కొల్లగొట్టేసింది. బుచ్చిబాబు చరణ్ కాంబోలో వస్తున్న సినిమాలో కమిటయ్యింది. ప్రెజెంట్ ఈ సినిమా సెట్స్ పై ఉంది. ఇవే కాకుండా బాలీవుడ్ లో సన్నీ సంస్కారీ కి తులసి కుమారి, పరమ్ సుందరి చేస్తోంది. ఇప్పుడు టాలీవుడ్ నుండి కోలీవుడ్ పైకి ఫోకస్ పెడుతోంది జాన్వీ. తంగలాన్ తో విక్రమ్ ఖాతాలో ఫ్లాప్ వేసిన పా రంజిత్ తో వర్క్ చేయబోతుందని చెన్నై సినీ వర్గాలలో టాక్ నడుస్తోంది.
అదీ కూడా వెబ్ సిరీస్ చేస్తుందని టాక్. నెట్ ఫ్లిక్స్ కోసం ఓ వెబ్ సిరీస్ ప్లాన్ చేస్తున్నాడట పా రంజిత్. దీనిపై జాన్వీ, పా రంజిత్ మధ్య చర్చలు నడిచాయని టాక్. మరి జాన్వీ టాలీవుడ్ లాగే కోలీవుడ్ లో కూడా సక్సెస్ కొడుతుందో లేదో చూడాలి.



## మహేశ్‌తో సినిమా నా కల

టాలీవుడ్ హీరోలంతా పాన్ ఇండియా స్టార్స్ అయిపోయారు. వారితో సినిమాలు తీయడం కోసం పక్క రాష్ట్రాల దర్శకనిర్మాతలు ఎనలేని ఆసక్తి చూపుతున్నారు. ఈ క్రమంలో తాజాగా తమిళ దర్శకుడు అశ్వత్ మారిముత్తు.. తన కల గురించి చెప్పాడు. టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో సినిమా తీయాలని ఉందని, ప్రస్తుతానికి అదే తన కల అని చెప్పాడు. తన తాజా సినిమా 'డ్రాగన్' ప్రమోషన్స్‌లో భాగంగా అతడు ఈ విషయం వెల్లడించాడు.
మహేష్‌తో సినిమా తీయాలని అనుకోవడానికి తనకు ఒక బలమైన కారణం ఉందని వివరించాడు.
"2020లో నా ట్విటర్ అకౌంట్‌కు ఎప్పుడూ లేనన్ని వ్యూస్ వచ్చాయి. ఏమైందో అర్థం కాలేదు. నేను దర్శకత్వం వహించిన 'ఓహ్ మై కడవులే' సినిమా బాగుందని మహేశ్ పోస్ట్ పెట్టారని అందుకే నా అకౌంట్ ఫేమస్ అయిందని తర్వాత తెలిసింది. ఆ ట్వీట్‌లో ఆయన నాపై ప్రశంసలు కురిపించారు.
అది చాలా చిన్న సినిమా. రూ.3 కోట్లతో రూపొందించాం. మేము అడగకుండానే మహేశ్ ఈ సినిమా గురించి పోస్ట్ పెట్టారు. ఆ తర్వాత తెలుగు దర్శకులు, నటీనటులు ఎంతోమంది దాన్ని చూసి మా టీమ్‌ను అభినందించారు. అప్పటినుంచి మహేశ్ ఒక్క ఛాన్స్ ఇస్తే అతనితో సినిమా తీయాలని అనుకుంటున్నా" అని చెప్పాడు.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.